Code : 007

# SAMPLE QUESTION PAPER
## FIRST TERM SUMMATIVE ASSESSMENT
## (APR '2012 – SEP '2012)
## SUBJECT —TELUGU
## CLASS — IX

Time : 3 Hrs. Max. Marks — 90

---

## భాగం – ఎ

1. కింది గద్యాంశాన్ని చదివి, దిగువనీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. 6X2 =12

బౌద్ధ వాఙ్మయము నందును, గాథలయందును నాగార్జునుని నామము తరచు వినవచ్చు చుండును. చైనా, టిబెట్టు దేశములందు కూడా ఈ మహనీయుని ప్రశంస మిక్కుటముగా వినవచ్చును. నాగార్జున నామధారులగు ప్రసిద్ధ మహాపురుషులిరువురు గలరు. వారిలో నొకడు క్రీ. శ. రెండవ శతాబ్దియందు జీవించి యుండెను. ఇతడు ఆంధ్ర, శాతవాహన చక్రవర్తియగు యజ్ఞశ్రీ శాతకర్ణికి సమకాలికుడు. రెండవ నాగార్జునుడు క్రీ.శ. ఆరవ శతాబ్దియందు జీవించి యుండెను. ఇరువురు ఆంధ్రదేశమున బౌద్ధ మత ప్రచారము గావించిన ఆర్యులే. పురుషులే. మొదటి నాగార్జునుడు నాగార్జున బోధసత్త్వుడు, నాగార్జున పూసయని మిగుల ప్రసిద్ధివహించి నాడు. ఈతడు బుద్ధిని తరువాత మరల అంతటి వాడని విదేశములందు కూడా ప్రఖ్యాతి గాంచెను. ఈతడు శ్రీపర్వతమున నివసించాడని, టిబెట్టు దేశమున ప్రచారమందున్న యొక గాథవలన తెలియుచున్నది. నాగార్జున కొండకు పూర్వకాలమున శ్రీపర్వతమను పేర ప్రసిద్ధముగానుండెను. నాగార్జున బోధసత్త్వుడు నివసించి యుండుటచే ఈ కొండకు తరువాత నాగార్జున కొండయని పేరువచ్చెను.

ప్రశ్నలు:–

i. నాగార్జునుని ప్రశంస ఎక్కడ వినిపించును?
   క) బౌద్ధ వాఙ్మయమునందును, గాథలయందును వినిపించును.
   చ) బౌద్ధ వాఙ్మయమునందును, నాటకముల యందును వినిపించును.
   ట) గాథలయందును, కావ్యముల యందును వినిపించును.
   త) ఏదీ కాదు.

ii. ప్రథమ నాగార్జునుని సమకాలికుడెవరు?
   క) ఆంధ్ర చక్రవర్తియగు శాతవాహనుడు.
   చ) ఆంధ్ర శాతవాహన చక్రవర్తియగు యజ్ఞశ్రీ శాతకర్ణి.
   ట) ఆంధ్రభోజుడు అయిన శ్రీకృష్ణదేవరాయలు.
   త) ఆంధ్ర కవితాపితామహుడు.

iii. నాగార్జునుని బిరుదు లేవి?
   క) నాగార్జున బోధసత్త్వుడు, నాగార్జునపూస.
   చ) బోధిసత్వుడు, బుద్ధుడు.
   ట) నాగార్జునుడు, నగరనాయుకుడు.
   త) నాగార్జున కవి, కవివతంసుడు.

iv. నాగార్జుని నివాస స్థానమేది?

క) శ్రీపర్వతము

చ) వింధ్యపర్వతము.

ట) మేరుపర్వతము

త) హిమాలయ పర్వతము.

v. నాగార్జునుని కొండకు ఆ పేరు ఎట్లు వచ్చెను?

క) నాగార్జున బోధ సత్త్వుడు నివసించినందున.

ట) నాగార్జున నాయకుని వలన.

త) నాగార్జునుడు చూడనందున.

త) నాగార్జునుడు తప్పిపోయినందున.

vi. 'మిక్కుటము' పదానికి అర్థము

క) కొంచము చ) అధికము

ట) మధ్యము త) మక్కువ

## భాగం – బి

2. పాఠ్య పుస్తకముల కొరతను గూర్చి మీ సమీప విద్యాశాఖాధికారికి ఒక లేఖ రాయుము. 1X8=8

3. ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి నూటఎనభై (180) పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1X10=10

*i. మాతృభాషలో విద్యాబోధన*

*ii. నిరుద్యోగ సమస్య*

*iii. అడవులు – ప్రాముఖ్యత*

*iv. విజ్ఞాన యాత్రలు*

## భాగం – సి

4. కింది సూత్రం చదివి, ప్రశ్నల కింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. 1X5 =5

"అత్తునకు సంధి బహుళము"

i. బహుళము అనగా?

క) వికల్పము, నిషేధము.

చ) నిత్యం, నిషేధము

ట) నిత్యం, వికల్పము,

త) నిత్య,నిషేధ,వైకల్పిక,అన్యవిధాలు.

ii. పై సూత్రానికి ఉదాహరణ.

క) హరికిచ్చె చ) మేనత్త

ట) రాముడతడు త) మూడూ కాదు

iii. 'సంధి' అనగా..

క) విగ్రహవాక్యం కలిగినది. చ) రెండు పదాల కలియక.

ట) మంచిమాటలు కలది. త) సమాస వాక్యం.

iv. 'అత్తు' అనగా..

క) హ్రస్వ ఇకారం
చ) దీర్ఘ అకారం
ట) దీర్ఘాచ్చు
త) హ్రస్వ అకారం

v. మేన + అత్త పదాన్ని కలిపితే ..

క) మేనత్త, మేనయత్త.
చ) మేనుత్త, మేనయిత్త.
ట) మేనమామ, మేనమామి.
త) మూడూ కాదు

5. కింది పదాలను చదివి, వాటి దిగువ ఇచ్చిన సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. 3X1 =3

i. " భూరుహము"

క) భూసురుడు, బ్రాహ్మణుడు
చ) ఇల్లు, గృహము.
ట) వృక్షము - చెట్టు
త)శరీరము, శూన్యము

ii. "శేషుడు"

క)విష్ణువు, పెన్నుడు
చ)కృష్ణుడు, కన్నయ్య
ట)ఆది శేషుడు, శేషాహి
త)వారాహి, శేషాహి

iii. తనువు

క) అగ్ని, వహ్ని.
చ) నీరు, సుధ
ట) దేహం, శరీరం.
త) పుడమి, భూమి.

6. కింద ఇచ్చిన ప్రకృతికి-వికృతి, వికృతికి-ప్రకృతి పదాలను గుర్తించి రాయండి. 4x½ =2

i. సంతసము

క) సంతకము
చ) సంతోషము
ట) సంతోసము
త) సంపర్కము

ii. సత్త్వము

క) సతనము
చ) సత్తి
ట) నత్తి
త) సత్తువ

iii. మతి

క) నది
చ) వది
ట) పది
త) మది

iv. ప్రాణము

క) పానము
చ)పయాణము
ట) పావనము
త) పానీయము

7. కింది పదాలకు సరైన వ్యతిరేక పదాలను గుర్తించి రాయండి. 4X½ =2

i. ఆగ్రహం

క) అనుగ్రహం చ) అనుచితము

ట) అనురాగం త) కోపం

ii. ఆశ

క) దురాశ చ) ఆశువు

ట) పతనం త) కృతం

iii.'అమృతం'

క) మృతం చ) విషం

ట) సుకృతం త) కృతం

iv. ఆడంబరం

క) డంబరం చ) నిరాడంబరం

ట) పంజరం త) తిమిరం

8. కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంతవాక్యాలలో ప్రయోగించండి. 2 X 2 = 4

i). కనులవిందు ii). అంకురార్పణ,

iii). చెవికోసుకొను, iv). స్వస్తిచెప్పు

9. కింది సామెతలలో నాలిగింటికి అర్థాలు రాయండి. 4 X 1= 4

i. ఎంత చెట్టుకు అంత గాలి.

ii. కూసేగాడిద వచ్చి మేసేగాడిదను చెరచినట్లు.

iii. నిండుకుండ తొణకదు

iv. అడుసు తొక్కనేల, కాలు కడుగనేల.

v. పూవు పుట్టగానే పరమళిస్తుంది

vi. ఆలస్యం అమృతం విషం

vii. తాచెడ్డ కోతి వనమెల్ల చెరచినట్లు

viii. హనుమంతునిముందా కుప్పిగంతులు.

## భాగం – డి

10. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1X4 =4

i. రచయత చెప్పిన జీవిత సూత్రం ఏమిటి?

ii. ముసలిరైతు తండ్రితండ్రిని రాజు అడిగిన ప్రశ్నలేవి?

11. కిందివానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1X2 =2

i. నిషిద్ధాక్షరి అంటే ఏమిటి?

ii. రచయిత స్వానుభవం వల్ల నేర్చుకున్న జీవిత సత్యం ఏమిటి?

12 . కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. 2X3 =6

i. మారోజుల్లో అసలు డబ్బే ఎరగం

ii. పండితులుకనక మానాలొడ్డునున్నారు.

iii. స్వానుభవం వల్ల ఈ జీవిత సత్యం నేర్చుకున్నాను.

iv. బెల్లించి చూస్తున్నాయి వారికళ్ళు.

13. కింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. 1X8 =8

1. ఆనందబున నర్థరాత్రముల జద్రాలోకముల్ కాయగా
నానా సైకత వేదికా స్థలములన్ నల్దిక్కులన్ శంబు గా
శ్రీనాథున్ దరుణేందు శేఖరు శివున్ శ్రీకంఠునిన్ బాడుదు
స్మేసెల్లం బులకాంకుర ప్రకరముల్ నిండార మిన్నేటిలోన్.

2. సురలోకాభిమత ప్రదాన సమతాసూయన్బలెం గంసఘ
స్మరు డత్యుద్ధతి బారిజాత ధరణీ జాతంబు గోవర్ధనో
ద్ధరణ ప్రస్తుతమైన హస్తమున నుత్పాటించి లీలాగతిన్
గరుడస్కంధము మీద నిల్పి నిలిపెం గౌతూహలంబింతికిన్.

14. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1X4 =4

i. శ్రీరాముడు శివధనుర్భంగం చేసిన విధానాన్ని రాయండి?

ii సత్యభామ వన పాలకులతో ఏ మన్నది?

15. కింది వానిలో రెండింటికి అర్థ సంధర్భాలు రాయండి. 2X3 =6

i. వల్లభులు ప్రాణవిభుం బెడబాయ నేర్తురే?

ii ఇదిచాల చులకన, ఇది చాలబ్రాత.

iii. ఎట్టు పాసితి విశ్వేశు నిందుధరుని ?

iv. నాముద్దు గూతు నీమహితాత్మున కిచ్చెద.

16. కింది వానిలో <u>రెండు ప్రశ్నలకు</u> వ్యాస రూప సమాధానాలు రాయండి. 2X5 =10

i. రాయల బాల్య విశేషాలను తెలపండి?

ii. సత్యలింగం నాయకర్ ముందు చూపును వివరించండి?

iii. సత్యలింగం నాయకర్ వ్యాపార దక్షతను తెలపండి?

iv. రాయల కళాపోషణను వివరించండి?

**********************